క్లుప్తంగా

స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



బానేపల్లిలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ మేనేజర్ నరసింగరావు

రాయదుర్గంటౌన్: గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛతా హీ సేవలో విద్యార్థులు, ప్రజలు భాగస్వాములయితే గొప్ప మార్పు వస్తుందని లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ మేనేజర్ నరసింగరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని బానేపల్లిలో స్వచ్ఛ తా హీ సేవ కార్యక్రమం జరిగింది. అనంతరం మొక్కలు నాటారు. లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ మేనేజర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు నారాయణస్వామి, వంశీకృష్ణ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

రేబిస్‌పై అప్రమత్తత అవసరం

ఉరవకొండ: నిర్లక్ష్యం చేస్తే రేబిస్ వ్యాధి ప్రాణాంతకమయ్యే అవకాశం ఉందని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ తెలిపారు. శనివారం స్థానిక పశుసంవర్ధక శాఖ డీడీ కార్యాలయ ఆవరణలో ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాక్సినేషన్‌ను ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెద్దన్న, పశువైద్యాధికారులు డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా జాషువా జయంతి



బహుమతులు అందిస్తున్న అధ్యాపకులు

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి వేడుకలు తెలుగు సీనియర్ అధ్యాపకుడు పరమేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కళాశాల వైఎస్ ప్రిన్సిపాల్ మస్తానప్ప మాట్లాడారు. గుర్రం జాషువా కవితల గొప్పతనంపై వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ సమన్వయకర్త రాజేష్, హిందీ అధ్యాపకులు కృష్ణవేణి పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో 'దుర్గం' విద్యార్థుల ప్రతిభ

రాయదుర్గంటౌన్: జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి స్వచ్ఛ తా హీ సేవ, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అంశాలపై జరిగిన వ్యాస రచన పోటీల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు బహుమతులు పొందారు. ప్రిన్సిపాళ్లు విజయభాస్కర్, వీరేష్ మాట్లాడుతూ తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ భాషల్లో జరిగిన వ్యాస రచన పోటీల్లో కళాశాలకు చెందిన కే జ్యోతి (ద్వితీయ ఎంపీసీ) తెలుగులో మొదటి బహుమతి, తక్సీమ్ (ద్వితీయ ఎంపీసీ) ఇంగ్లిష్‌లో మొదటి బహుమతి, ఫిర్దోస్ (ద్వితీయ ఎంపీసీ) ఉర్దూలో మొదటి బహుమతి, ఏఎం సాయి కీర్తన (ద్వితీయ బైపీసీ) ఇంగ్లిష్‌లో మొదటి బహుమతి, రఫీయ (ద్వితీయ బైపీసీ), అమృత (ద్వితీయ బైపీసీ)లు ఇంగ్లిష్‌లో తృతీయ బహుమతి పొందారన్నారు.

మార్మోగిన గోవింద నామస్మరణ



వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పూజారి భాస్కర్ శర్మ

కూడేరు: స్థానిక కోదండరామాలయం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఆలయ అర్చకులు భాస్కర్ శర్మ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తి శ్రద్ధలతో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

వైభవంగా లక్ష్మీనృసింహుడి పల్లకీసేవ



పెన్నహోబిలంలో శ్రీవారి పల్లకీ సేవ

ఉరవకొండ: ప్రసిద్ధి గాంచిన పెన్నహోబిలం శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో భక్తులకు ఉచితంగా శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ఆలయ ఈఓ సాకేరమేష్‌బాబు శనివారం అందించారు. ఈఓ మాట్లాడుతూ భక్తులకు నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందించి, వారిని తృప్తి పరిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెన్నహోబిలం శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీవారి పల్లకీ సేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకనాథచార్యులు, బాలాజీస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వామీ..బాబుకు సద్బుద్ధినివ్వు





రాయదుర్గం:చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్న మెట్టు, వైఎస్సార్‌సీపీ నాయకులు,కళ్యాణదుర్గంలో పాప ప్రక్షాళన ర్యాలీ చేస్తున్న నాయకులు

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు

రాయదుర్గం: కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు దుష్ప్రచారం చేయడం అనైతికమని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి అన్నారు. తన స్వార్థ రాజకీయాల కోసం ప్రపంచ దేశాల్లోనే ప్రఖ్యాతిగాంచిన టీటీడీ పుణ్యక్షేత్రాన్ని పావుగా వాడుకోవడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. శనివారం పట్టణంలోని ప్రసన్న వెంకటేశ్వరుడి ఆలయంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప, జెడ్పీటీసీ హొన్నే మల్లికార్జున, పట్టణ, గుమ్మఘట్ట మండల కన్వీనర్లు అరవ శివప్ప, గౌని లక్ష్మీకాంతరెడ్డి, చేనేత,జౌళి విభాగం జిల్లా అధ్యక్షుడు కూన నాగప్ప, పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కలసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చంద్రబాబు తప్పుడు వ్యాఖ్యలు సరికాదు..

మెట్టు గోవిందరెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు వాడారని సీఎం హోదా వ్యక్తి తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శ్రీవారి దర్శనానికి రాకుండా అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. ఎంపీపీ భర్త శివారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, నాయకులు పోరాళ్ల శివ, కౌన్సిలర్లు పైతోట సంజీవ, శ్రీనివాసరెడ్డి, పోరాళ్ల గోవిందరాజులు, గౌని లావణ్య, శ్రీలక్ష్మి, అవర రేఖ, బనాపురం మంజు, బండి అజయ్, కోఆప్షన్ శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జులు రామాంజనేయులు, దివాకర్, బషీర్, గోరంట్ల సత్తి, పైతోట రఘు, గౌని శ్రీరామిరెడ్డి, నిజామ్, పాటిల్ వెంకటరెడ్డి, సర్పంచులు ఎన్. రమేష్, రామాంజనేయులు, సిద్ధప్ప, రాజేష్, ఎంపీటీసీ వడ్డే గోవిందు, నాయకులు కేఎం రాజు, బేలోడు రామాంజనేయులు, భూసనసముద్రం తిప్పేస్వామి, సురేష్, ఈశ్వరరెడ్డి, మల్లేషు, వన్నూర్‌స్వామి, అయ్యప్ప, హనుమంతరాయుడు వెంకటేశులు పాల్గొన్నారు.

నేమకల్లులో వైఎస్సార్‌సీపీ నేతల పూజలు

బొమ్మనహాళ్: స్థానిక నేమకల్లు ఆంజనేయస్వామికి వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం పూజలు నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, పయ్యావుల సత్యన్న, పరమేశ్వర, శ్రీకాంత్‌రెడ్డి, కందేపల్లి రమేష్, లక్ష్మీనారాయణ, కోటేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, అంజనేయులు, కృష్ణ, వెంకటేశులు, డాక్టర్ బసప్ప, అనీల్‌రెడ్డి, ఫోటో బసవరాజు, వీరన్నగౌడ్, నుంకేష్, దేవన్న, ప్రభాకర్‌గౌడ్, మహేష్, దర్గన్న పాల్గొన్నారు.

కుందుర్పి: కుందుర్పి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లోని ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధాస్వామి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, మలయనూరు మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ రామూర్తి, ఎంపీటీసీ సభ్యుడు హనుమంతరాయుడు, ఎనుములదొడ్డి, తెనగల్లు సర్పంచులు విజయ్, వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్, వార్డు సభ్యుడు మంజునాథ్, నాగేంద్ర, మల్లి, సుబ్రి, రేవన్న, రవి, మాజీ డీలర్ పాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

డి హీరేహాళ్ (రాయదుర్గం): శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ చేశారని చేయడం దుష్ప్రచారం సరైంది కాదని మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ బోజరాజ్ నాయక్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచులు సుదర్శనరెడ్డి, గంగప్ప, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, మాజీ ఎంపీటీసీ మురళీ మోహన్‌రెడ్డి ఆరోపించారు. వైస్ సర్పంచ్ కడిడి మల్లికార్జున, కున్నూరు బాబు, ఈశ్వర్‌రెడ్డి, శివరామిరెడ్డి, సంజీవరెడ్డి, ఆంజిరెడ్డి, తిమ్మారెడ్డి, కల్యం చిత్రయ్య పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని వెంకటేశ్వరస్వామి, చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలయ ప్రదక్షిణలు చేసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీసభ్యురాలు డి.పద్మావతి, ఎంపీపీ యు.లీలావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్ పర్సన్ ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, వై.చంద్రమోహన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంత్రకాయల వన్నూరప్ప, ఎంపీటీసీలు వెంకట్రామిరెడ్డి, చిన్న మారెన్న, సర్పంచులు ఫణీంద్ర, భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచులు జేజేటీ ప్రభాకర్‌రెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, వేమన, హనుమంతరావు, రవీ, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

వజ్రకరూరు: చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని స్థానిక జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీనాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, చాబాల సర్పంచు మల్లెల జగదీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉస్మాన్, రవికాంతరెడ్డి, అచ్చనాల మధుసూదన్, ప్యాపిలి కిష్టప్ప, రాకెట్ల బాబు, భరత్ రెడ్డి, సామానాయక్, వీరభద్రిగౌడ్, బెస్త ఆది, రఘుపతి, ఎద్దాటి రమేష్, ప్యాపిలి భీమా, ప్యాపిలి రమేష్, మునీంద్ర, రామాంజినేయులు, భజనశంకర్, మల్‌రెడ్డి, రాగులపాడు మధురెడ్డి పాల్గొన్నారు.

బెళుగుప్ప: ప్రపంచంలోనే తిరుపతి లడ్డూకు ఉన్న పవిత్రతను కాపాడాల్సిన కూటమి ప్రభుత్వం..కావాలనే రాజకీయం చేస్తోందని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు అన్నారు. శనివారం బూదిగుమ్మ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రక్షాళన పూజలు నిర్వహించారు. స్థానిక ఆలయంలో రామసాగరం వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ వీరబొమ్మన్న, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గోవిందరెడ్డి, నాయకులు వీరప్ప తదితరులు కలిసి వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్ర : మాజీ ఎంపీ రంగయ్య

కళ్యాణదుర్గం: ఎన్నికలకు ముందు అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చి, పాలన చేతకాక కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ప్రసాదంపై సీఎం చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య విమర్శించారు. శనివారం శ్రీవారి ప్రసాదంపై చంద్రబాబు చేసిన అపవిత్రతకు నిరసనగా కళ్యాణదుర్గంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పార్టీ నేతలు మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామితో కలిసి పాప ప్రక్షాళన పూజ చేయించారు. రంగయ్య మాట్లాడుతూ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందని సీఎం హోదాలో చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌ను తిరుమలకు వెళ్లకుండా అడ్డుకోవడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, జెడ్పీటీసీలు బొమ్మన్న, రాధాస్వామి, మంజునాథ్, కన్వీనర్లు గోపారం శ్రీనివాసులు, సర్వోత్తమ, బసవరాజు, సత్యనారాయణ శాస్త్రి, సీనియర్ నాయ కులు తిరుమల వెంకటేశులు, ములకనూరు తిమ్మరాయుడు, నరసింహారెడ్డి, నారాయణపురం వెంకటేశులు, గొల్ల సూరి, దొడగట్ట నారాయణ, యర్రంపల్లి కృష్ణమూర్తి, ఆంజనేయులు, గంగాధర్, నాగరాజు, లాయర్ హనుమంతరెడ్డి, రామాంజనేయులు, ములకనూరు గోవిందు, నరేంద్రరెడ్డి, రామచంద్ర, సోమనాథ్‌రెడ్డి, ఎంఎస్ రాయుడు, తిప్పేస్వామి, పాలాక్షి, రాము, కృష్ణారెడ్డి, వెంకటేశులు, జయరామిరెడ్డి, గణేష్, సుదర్శన్‌రెడ్డి, చందన శివాజీ, ప్రియాంక, దివ్య, బిక్కిహరి, షేక్షావలి, రామాంజినేయులు, నాగరాజు, వన్నూర్‌రెడ్డి, ఎల్‌బీసీ మురళి, శ్రీకాంత్‌రెడ్డి, మల్లికార్జున, పరంధామరెడ్డి, హరి, చర ణ్, రామిరెడ్డి, అఫ్జల్, రామకృష్ణ, హనుమంతరాయుడు, ఇబ్రహీం, అబ్దుల్ రెహమాన్, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



ఉరవకొండలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న నేతలు



కణేకల్లులో పూజలు చేస్తున్న నాయకులు



వజ్రకరూరు: జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు



బొమ్మనహాళ్ : నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసిన నాయకులు



కళ్యాణదుర్గంలో పూజలు చేస్తున్న నాయకులు

బాబూ నీచ రాజకీయాలు మానుకో..



ఉరవకొండ: లక్ష్మీనృసింహస్వామికి పూజల అనంతరం మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తిరుమల పవిత్రతను అపవిత్రం చేశారని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం లక్ష్మీ నృసింహస్వామి సన్నిధిలో పూజలు చేశారు. శ్రీవారి ప్రసాదం కల్తీ అయ్యిందని, తిరుమల ప్రతిష్టను అప్రతిష్టపాలు చేశారని, పాప ప్రక్షాళన చేసి, కూటమి నేతలు, సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమలకు వెళ్లకుండా డిక్లరేషన్ పేరుతో కూటమి ప్రభుత్వం నానా రాద్ధాంతం చేస్తోందన్నారు. ఐదేళ్లలో సీఎం హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారన్నారు. ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ములతో కలిసి కూడా శ్రీవారిని దర్శించుకున్నారన్నారు. పాదయాత్ర పూర్తి అయిన తర్వాత కాలినడకన తిరుమలకు కూడా వెళ్లారన్నారు.

నిష్పక్షపాతంగా విచారణ జరపాలి: నెయ్యి కల్తీ అయ్యింటే చంద్రబాబు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఒక కమిటీతో విచారణ జరిపించాలని విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు మొత్తం బయట పడుతాయన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్, వీరన్న, ఏసీ ఎర్రిస్వామి, ఎంపీపీ వెలిగొండ నరసింహులు, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గోవిందు, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సుంకన్న, మేజర్ పంచాయతీ సర్పంచ్ లలితమ్మ, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, పార్టీ మహిళా నాయకురాలు కొకుంట్ల వసంతమ్మ, ఓబుళమ్మ, ఈడిగ ప్రసాద్, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, ఓబన్న, రాకెట్ల నాయకులు నాగరాజు, శీనా, ముస్తురుబాబు, వెంకటేష్, సుంకేనాయక్, రామకృష్ణ, వడ్డే ఆంజనేయులు, నాగభూషణం, సర్పంచ్‌లు సిద్ధార్థ్, ఎర్రిస్వామిరెడ్డి, భీమా, గంధోడిమారేష్, బళ్లారి ఆసీఫ్, ఎస్సీ సెల్ నాయకులు ఎర్రిస్వామి, కూడేరు నాయకులు బైరెడ్డి రామచంద్రరెడ్డి, జల్లిపల్లి సిద్దారెడ్డిలు పాల్గొన్నారు.

బాబుకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామీ..

ఉరవకొండలోని పురాతన లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెలిగొండ నరసింహులు, మేజర్ పంచాయతీ సర్పంచ్ లలితమ్మ, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేష్, మండల కన్వీనర్ మూలగిరిపల్లి ఓబన్న, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, మాజీ ఎంపీపీలు చందా చంద్రమ్మ, ఏసీ ఎర్రిస్వామి, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, పచ్చిరవి, పట్టణ నాయకులు వడ్డే ఆంజనేయులు, గందోడి మారేష్, నిమ్మల వెంకటరమణ, కాసుల ఆంజి, చిన్న భీమ, శర్మాస్, చేజాల మహనంది పాల్గొన్నారు.



కుందుర్పిలో పూజలు చేస్తున్న నాయకులు



బెళుగుప్పలో పూజలు చేస్తున్న దృశ్యం



రాయదుర్గం: మురడీ ఆంజనేయస్వామికి పూజలు చేసిన అనంతరం మాట్లాడుతున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

భగత్‌సింగ్ జయంతి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొత్రేష్, మాజీ విద్యార్థి సంఘం నాయకులు మనోహర్, జిల్లా సహాయ కార్యదర్శి అంజనేయులుతో కలిసి మాట్లాడారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కళ్యాణదుర్గం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ప్రభుత్వ ఎస్వీజీఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీధర్ తెలిపారు. శనివారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా 12వ రోజు కళాశాల భవనాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రవిశంకర్, సుధాకర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం

రాయదుర్గంటౌన్: గర్భిణులు, బాలింతలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ సూచించారు. శనివారం రాయదుర్గం మండలం ఆవులదట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయతపల్లిలో గర్భిణులు, బాలింతలు దోమకాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ వినోద్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

కుందుర్పి: కుందుర్పి ఎస్కే చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 'విలువల బడుల్లో' భగత్‌సింగ్, నవయుగ కవి చక్రవర్తి గుర్రంజాషువా జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ట్రస్టు వ్యవస్థాపకుడు లెనిన్ బాబు మాట్లాడారు. కార్యక్రమంలో విలువల బడుల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ పొలంలో షెడ్డు దగ్ధం

కూడేరు: మండలంలోని కరుట్లపల్లిలో బోయ అక్కులప్ప వ్యవసాయ పొలంలో వేసుకున్న షెడ్డుకు నిప్పు పడి పూర్తిగా కాలిపోయింది. అందులో ఉన్న డ్రిప్ పరికరాలు, రసాయనిక మందులు, వ్యవసాయ పరికరాలు కాలి బూడిదయ్యాయి. శనివారం ఉదయం రైతు పొలంలోకి వెళ్లినప్పుడు షెడ్డు పూర్తిగా కాలిపోయింది. రూ. 2 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు బోయ అక్కులప్ప తెలిపాడు. బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఈకేవైసీ పూర్తి చేయండి

విడపనకల్లు: ఈకేవైసీ గడువు ఈనెల 30తో ముగుస్తుందని ఏఓ పెన్నయ్య రైతులకు సూచించారు. శనివారం మండలంలోని పాల్తూరు, హావలిగి, కరకముక్కల గ్రామాల్లో ఏఓ పర్యటించారు. కార్యక్రమంలో ఏఈఓ రాఘవేంద్ర, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఖాసింబీ, రామాంజినమ్మ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలను శనివారం నిర్వహించారు. ఎంపీడీఓ దాసానాయక్, మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్, ఎంఈఓ ఓబుళపతి, ఏఓ నందకిశోర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గర్భిణులు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను తెలియజేశారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

వజ్రకరూరు: విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సర్పంచు మోనాలిసా సూచించారు. శనివారం స్థానిక ఆదర్శపాఠశాలలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పిల్లలతో వ్యర్థాలతో గృహోపకరణాలు చేయించారు. కార్యక్రమంలో ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ హిదాయ్‌తుల్లా, ప్రిన్సిపాల్ శ్యామలదేవి, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'మన ఇల్లు – మన గౌరవం'

గుమ్మఘట్ట: మండలంలోని 75వీరాపురం గ్రామంలో మన ఇల్లు – మన గౌరవం కార్యక్రమాన్ని తహసీల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు,గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు హెచ్చెల్సీ సబ్‌డివిజన్‌కు కొత్త ఏఈఈలు

కణేకల్లు: కణేకల్లు హెచ్చెల్సీ సబ్‌డివిజన్‌కు ఉన్నతాధికారులు కొత్త ఏఈఈలను నియమించారు. నార్పలలో పని చేస్తున్న గోపాల్‌నాయక్‌ను కణేకల్లు–1 సెక్షన్ ఏఈఈగా, అనంతపురం హెచ్చెల్సీ సర్కిల్ కార్యాలయంలో టెక్నికల్ ఇంజనీర్‌గా పని చేస్తున్న నరేంద్రమారుతీని కణేకల్లు–2 సెక్షన్ ఏఈఈగా నియమించారు. గతంలో కణేకల్లు–1 సెక్షన్ ఏఈఈగా పని చేస్తున్న అల్తాఫ్‌ను బొమ్మనహాళ్ సెక్షన్ ఏఈఈగా బదిలీ చేశారు.

విజయవాడ వరద బాధితులకు విరాళం

వజ్రకరూరు: మండలంలోని పీసీ కొత్తకోటలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ యవాడ వరద బాధితులకు విరాళం అందించారు. శనివారం మండలంలోని పీసీపీ కొత్తకోట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు అందించిన రూ.6,920 సీఎం సహాయ నిధికి డీడీ రూపంలో తహసీల్దార్ షేక్ నయాజ్ అహ్మద్‌కు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎర్రిస్వామి, హెచ్‌ఎం గోవిందనాయక్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ అడివప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నా రు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి పరామర్శ



చితంబరయ్యను పరామర్శిస్తున్న విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: మండలంలోని మరుట్ల–2వ కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు రాకెట్ల చితంబరయ్యను మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి శనివారం పరామర్శించారు. మరుట్ల–2 కాలనీకి వెళ్లి చితంబరయ్యతో మాట్లాడి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా నేతలు సీపీ వీరన్న , రాకెట్ల అశోక్, నాయకులు కొండప్ప గారి శ్రీనివాసులు నాయుడు, ఏకిల శ్రీనివాసులు, రమేష్ నాయక్, గోపీ నాయక్, నాగేష్, కేపీ రామాంజనేయులు, నరసింహులు పాల్గొన్నారు.

రేబిస్‌పై అవగాహన కలిగి ఉండాలి

కళ్యాణదుర్గం: ప్రాణాంతక వ్యాధి రేబిస్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.శ్రీనివాస గుప్తా సూచించారు. శనివారం రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పశువైద్యశాలలో కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం, ముద్దినాయనపల్లి, గోళ్ల పశు వైద్యశాలల్లో వీధి కుక్కలు, పిల్లులకు రేబిస్ టీకా వేశారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్, పశు గణ సహాయకుడు రామ్మూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ గుల్షాద్ బేగం, సహాకులు ఎర్రిస్వామి, వెంకటరమణ, శివ పాల్గొన్నారు.

దుర్గానికి అదనపు కోర్టు మంజూరు చేయండి



హైకోర్టు జడ్జిని సన్మానిస్తున్న దుర్గం న్యాయవాదుల

కళ్యాణదుర్గం: నియోజకవర్గానికి అదనపు కోర్టుతో పాటు సబ్ కోర్టును మంజూరు చేయాలని కళ్యాణదుర్గం న్యాయవాదులు హైకోర్టు జడ్జి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డిని కోరారు. శనివారం అనంతపురం పర్యటనకు వచ్చిన జడ్జిని న్యాయవాదుల సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 6,524 కేసులు పెండింగ్ ఉన్నాయన్నారు. కేసులు త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు న్యాయం చేసేలా కళ్యాణదుర్గంలో అదనపు కోర్టుతో పాటు సబ్ కోర్టును మంజూరు చేయాలని విన్నవించారు. ఇందుకు స్పందించిన హైకోర్టు జడ్జి.. సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి చక్రవర్తి, మాజీ అధ్యక్షుడు టి.దేవేంద్ర, న్యాయవాదులు ముత్యాలప్ప, సుదర్శన్, అలెక్స్, దిలీప్, మనోజ్ పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులతో సమావేశం

బెళుగుప్ప: మండలంలోని హౌసింగ్ లబ్ధిదారులతో మన ఇల్లు – మన గౌరవం కార్యక్రమంలో భాగంగా లేఔట్లను అధికారులు లబ్ధిదారులతో కలసి శనివారం పరిశీలించారు. త్వరిత గతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలన్నారు. బెళుగుప్పలో ఎంపీడీఓ రామచంద్ర, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, గంగవరంలో తహసీల్దార్ షర్మిళ స్థానిక అధికారులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు.


త్వరితగతిన పూర్తి చేసుకోండి

కంబదూరు: మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో మంజూరై ఇళ్లను వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఏఈ రామకృష్ణ సూచించారు. శనివారం స్థానిక కేజీబీవీ ఎదురుగా ఉన్న జగనన్న లేవుట్ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులందరూ ఇళ్లు నిర్మించుకుంటే బిల్లులు మంజూరు చేస్తామన్నారు. బిల్లుల చెల్లింపులో ఎలాంటి అనుమానాలను పెట్టుకోవద్దన్నారు. మార్చిలోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోకపోతే పథకం రద్దు అవుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

కూడేరు: పక్కా ఇళ్ల నిర్మాణాలను గడువులోపు పూర్తి చేసుకోవాలని, లేదంటే బిల్లులు మంజూరు కావని మండల స్పెషలాఫీసర్ సత్యనారాయణ, హౌసింగ్ డీఈ హనుమప్ప తెలియజేశారు. శనివారం కూడేరులోని జగనన్న లేఅవుట్‌లో 'మన ఇళ్లు–మన గౌరవం'లో భాగంగా లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, డీఈ హనుమప్ప మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ నాగభూషణరెడ్డి, హౌసింగ్ ఏఈ శేఖర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీసీ బాలుర హాస్టల్ తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారి గంగాద్రి

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని కళ్యాణదుర్గం అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారి గంగాద్రి శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, తాగునీరు, భోజనం తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వార్డెన్ కుళ్లాయిస్వామి తెలియజేశారు.

నేడు పూర్వ విద్యార్థుల కమిటీ ఎంపిక

కంబదూరు: మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల నూతన కమిటీని ఎంపిక చేయనున్నట్లు పూర్వ విద్యార్థుల సేవా సంఘం సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం అనంతపురంలోని మార్కెట్‌యార్డ్ సమావేశ భవనంలో ఉదయం 10 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు.